Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

11వ వార్షికోత్సవం 2016 - 2026 మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 160
సంచిక : 280
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శనివారం, జూన్ 27, 2026

## లింగ్యా తండాలో పోలీసులు తనిఖీలు



**టిమీడియా , జూన్ 26,కురవి**జిల్లా ఎస్పీ డా, శబరీష్ ఆదేశాల మేరకు, మహబూబాద్ రూరల్ సిఐ అంజలి కురవి యస్ఐ సతీష్ ఆధ్వర్యంలో పోలీసులుకురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగ్య తండా గ్రామంలో తెల్లవారుజామున ఐదు నుండి ఏడు గంటల వరకు తనికీలు నిర్వహించారు.సుమారు 300 ఇళ్లు మరియు పరిసర ప్రాంతాలను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో సరైన పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు లేని 15 వాహనాలను గుర్తించారు. అలాగే, అక్రమంగా నిల్వ ఉంచిన 100 కిలోల నల్ల బెల్లం, 50 లీటర్ల గుడుంబా, 50 కిలోల పటిక మరియు 16 బీర్ బాటిళ్లను స్వాధీనం

3లో



## రైతు మేళాను వినియోగించుకోవాలి

**-150 స్టాళ్లతో అవగాహన ప్రదర్శనలు**

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**టీ మీడియా ,జూన్ 26 ,మధిర :**ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం వద్ద ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రైతు మేళా, ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమ ప్రాంగణంలోని స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల మార్గాలు, పారిశుధ్య ఏర్పాట్లు, తాగునీటి వసతులు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూలి, జూన్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించే రైతు మేళాలో 150కు పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, పాల ఉత్పత్తి, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి విభిన్న రంగాలకు సంబంధించిన ప్రదర్శనలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.రైతులకు ప్రత్యక్ష అనుభవం కలిగేలా ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శనలు, అధిక దిగుబడులు అందించే సాగు పద్ధతులపై ప్రత్యేక డెమోలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి రైతుల సందేహాలకు ప్రత్యక్షంగా సమాధానాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతు మేళాకు వచ్చే ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా

3లో

**-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

## ఆగస్టు 15 నాటికి కల్లూరుగూడెం ఫ్యాక్టరీ

**టీ మీడియా ,జూన్ 26 ,వేంసూరు:**ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఆగస్టు 15 నాటికి ప్రారంభించేలా అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం వేంసూరు మండలం కల్లూరు గూడెంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్మాణ పురోగతి, యంత్రాల ఏర్పాటు, మిగిలిన పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి దేశంలో ప్రస్తుతం 15.70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు జరుగుతోందని తెలిపారు. దేశం వంట నూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్--ఆయిల్ పామ్ (ఎన్ఎంఈఓ-ఓపీ) పథకం క్రింద గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 6.82 లక్షల ఎకరాల్లో కొత్తగా ఆయిల్ పామ్ సాగు విస్తరించగా, అందులో 2.44 లక్షల ఎకరాలు అంటే 36 శాతం తెలంగాణలోనే విస్తరించడం రాష్ట్రం సాధించిన గొప్ప విజయమని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణలో తెలంగాణ



నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో 79,448 మంది రైతులు 2.94 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. రానున్న రెండు మూడు సంవత్సరాల్లో ఈ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.గతంలో రాష్ట్రంలో కేవలం రెండు ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు మాత్రమే ఉండేవని, రైతుల అవసరాలకు అనుగుణంగా కొత్త ఫ్యాక్టరీల ఏర్పాటుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి సిద్ధిపేటలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారని, ప్రస్తుతం కల్లూరుగూడెంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం చివరి దశకు చేరుకుందని, ఆగస్టు 15న ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు అనుగుణంగా ప్రతి జిల్లాలో ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు రూ.12 వేలుగా ఉండేదని, ప్రభుత్వం చేసిన నిరంతర కృషి ఫలితంగా ప్రస్తుతం టన్నుకు రూ.23,852కు పెరిగిందని మంత్రి తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసంతో పాటు శ్రీరామచంద్రుని అనుగ్రహంతో ఖమ్మం జిల్లాను

3లో

## ఘనంగా మొహర్రం పండుగ



**టీ మీడియా జూన్ 26, కూసుమంచి:**ముస్లిం అమరులను స్మరించుకుంటూ జరుపుకునే పండుగే మొహర్రం. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన మొహర్రం మాసంలో జరుపుకునే ఒక పవిత్ర మైన పర్వదినం. ఇస్లాం మత ప్రవక్త అయినా మహమ్మద్ మనువడు హజరత్ ఇమామ్ హుస్సేన్, ఆయన కుటుంబ సభ్యుల వీరోచిత త్యాగాన్ని స్మరించుకోవడానికి ఉభయ తెలుగు రాష్ట్రాలో హిందూ, ముస్లిం సోదరులు కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ మొహర్రం ( పీర్ల ) పండుగను జరుపుకుంటారు. పాలేరు అసెంబ్లీ నియోజక వర్గ ( కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలయ్యపాలెం మండలాల్లో ) వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కుల, మత, ల కు అతీతంగా ప్రజలు ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మొహర్రం ఆరంభం ( పీర్ల ప్రతిష్టాపన ) నుంచి 9 రోజుల రాత్రులు పీర్ల చావడి ముందు గ్రామా లోని చిన్నలు పెద్దలు యువత మహిళలు సందడితో ఉత్సాహం చేశారు. ఈ 9 రోజులపాటు మొహర్రం ఉత్సవాలో చావిడి ముందు నిప్పుల గుండం ( అగ్ని గుండం ) లో పెద్ద ఎత్తున కట్టెలు కాల్చుతూ ( మంటలు ) డప్పు, బ్యాండ్ మేళ వాయిద్యాల మధ్య కేరింతలు కొడుతూ గుండం చుట్టూ తిరిగారు. హుస్సేన్....దుల్హా... , ఆయ పాయకుషాలు..., మల్లెపూలు కుషాలు... అంటూ నినాదాలు చేస్తూ యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో గుండం చుట్టూ తిరిగారు. అనారోగ్యం తొలగి, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలు, కలుగుతాయనే నమ్మకముతో పెద్దలు, తమ పిల్లలని భుజాన ఎత్తుకొని అగ్ని



గుండం చుట్టూ తిప్పారు.శ్రీ మొహరం పండుగ ఏడవ రోజు పీర్లను గ్రామ లోని పురవీధుల్లో ఊరేగింపుగా తిప్పగా, పిల్లలు మహిళలు నీళ్లు ఆరబోసి, మొక్కుకొని, తమ భక్తిని చాటుకున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా కొందరు ముస్లిం సోదరులు, వివిధ వేషధారణ, కళారూపాల, లయబద్ధ నటనతో పిల్లలు, యువత, మహిళలని ఆనందంతో ఆకర్షింప చేశారు. శరీరం చుట్టూ మసి గుడ్డలు, ముఖానికి మసి, దానిపై సున్నపు బొట్లు, ఓ చేతిలో చీపురు, మరో చేతిలో చాట పట్టుకొని, ఊరంతా కలియ తిరుగుతూ, స్నేహితులు, యువత, మహిళలని చీపురు తో కొట్టడం ( దయ్యం/సైతాన్ తొలగిస్తానంటూ,.... జోక్ గా ) మొహర్రం ఉత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ముస్లిం అమరులు ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని తరచుకుంటూ గీతాలు ఆలపించి, సంతాపం ప్రకటించారు. అనంతరం మొహర్రం ఉత్సవాల నిర్వాహక ముస్లిం, హిందూ సోదరులు పీర్లను ఎత్తుకొని, డప్పు మేళ్ల తాళ్ల వాయిద్యాలతో ఊరేగింపుగా గ్రామాల్లో తిరిగారు. మహిళలు నీళ్లు ఆరబోసి, పీర్లకు మల్లెపూలు, కుడకలు, సైదాకు దండలు కట్టి మొక్కు చెల్లించి, తమ క్రొత్త కోరికలు కోరుకున్నారు. ఊరంతా ఊరేగింపు అనంతరం పీర్ల నిమజ్జనం చేయడంతో మొహర్రం పండుగ ఆనందోత్సవం తో విజయవంతమైంది. ఈ ఉత్సవాలు పాలేరు, కూసుమంచి,నరసింహాల గూడెం, జుజ్జులరావు పేట, రాజుపేట, గట్టుసింగారం, తిరుమలాయపాలెం మండలంలోని సోలిపురం, జూపెడ, కాకరవాయి, బీరోలు, సుబ్లేడు, నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం, చెరువు మాదారం, పైనంపల్లి, కోరట్ల గూడెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం, ఈదులాపురం, తదితర అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈ మొహర్రం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే

**టీ మీడియా ,జూన్ 26 , అశ్వరావుపేట :**శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలలో భాగంగా "కళ్యాణ లక్ష్మి" పథకం కింద 32 మంది లబ్ధిదారులకు (32,03,712 రూ)చెక్కులను పంపిణీ చేసినా ఎమ్మెల్యే జారే అదినారాయణ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు,అమ్మాయిల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక ఒత్తిడిని తగ్గించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు,ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వల్ల వేలాది కుటుంబాలు లాభపడుతున్నాయని అన్నారు,అలాగే, సమాజంలో అమ్మాయిల పట్ల గౌరవం పెరగడానికి, బాల్య వివాహాలు తగ్గడానికీ కూడా ఈ పథకం దోహదపడుతోందని ఎమ్మెల్యే వివరించారు,ప్రతి అర్హులైన లబ్దిదారుడు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్దిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.



## పద్ధతి మార్చుకోండి లేదంటేకఠిన చర్యలు

**-రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ కౌన్సిలింగ్**

**టీ మీడియా ,జూన్ 26 , భద్రాచలం :**పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్ల ప్రవర్తన, ప్రస్తుతం వారు అనుసరిస్తున్న జీవన విధానంపై డీఎస్పీ ఆరా తీశారు. అలాగే, వారు ఏయే కేసుల్లో నిందితులుగా ఉన్నారో వివరాలు తెలుసుకుని, భవిష్యత్‌లో వారి ప్రవర్తన ఎలా ఉండాలనే అంశంపై సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.గత నేరాలను పూర్తిగా విడనాడి, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని రౌడీషీటర్లకు సూచించారు. వారి కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు.పట్టణంలో ఎలాంటి అలజడి సృష్టించకుండా శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించే వారిని రౌడీషీటర్ల జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. లేనిపక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన రాయల, పువ్వాళ్ళ

**టీ మీడియా ,జూన్ 26 ,చింతకాని:**ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30న జరగనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పరిశీలించారు...అనంతరం ఈసభ ఆవరణలో 28,29 వ తేదిల్లో 150 స్టాళ్లతో రైతు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తుండగా వాటి ఏర్పాట్లను పరిశీలించారు..ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్,బందెల నాగార్జున,గోవింద్ రావు తదితరులు పాల్గొన్నారు.



**కిసాన్ కాంగ్రెస్**

**టీ మీడియా, జూన్ 26, ముదిగొండ**

ఈనెల 30న మధిర నియోజకవర్గం చింతకాని మండలం మత్తేపల్లి క్రాస్ రోడ్డు వద్ద జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ కోరారు.

శుక్రవారం నాడు ముదిగొండ మండలం వెంకటాపురం లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు ఆశీర్వాద సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇతర రాష్ట్ర మంత్రులు హాజరవుతారని రాష్ట్రంలో ఎప్పుడు ఎక్కడ జరగనంతగా ఈ సభ జరుగుతుందని సభ జరగడానికి ముందు రెండు రోజులు వ్యవసాయ స్టాల్స్ కూడా ఏర్పాటు చేసి రైతులకు వివిధ రకాల యంత్రాలు విత్తనాల మీద వ్యవసాయ రంగానికి సంబంధించిన శాస్త్ర సాంకేతిక విషయాల మీద శాస్త్రవేత్తలు అధికారులు అవగాహన కల్పిస్తారని కావున రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని వ్యవసాయం సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని. టిఆర్ఎస్ హయాంలో మాదిరిగా రైతు భరోసా లో పుట్టలు గుట్టలు పనికిరాని బూములకు ఇచ్చి డబ్బులు దుర్వినియోగం చేసినట్టు చేయకుండా అన్యాయానికి అక్రమాల కు తావు లేకుండా చేసి సన్నకారు చిన్న కారు రైతులకు మరింత మేలు చేస్తుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా బోనస్ డబ్బులు ఇచ్చి నిజంగా కష్టపడి పంటలు పండించిన రైతులకు మాత్రమే మేలు చేస్తున్నదని ఈ బోనస్ విషయంలో కౌలు రైతులు కూడా మేలు జరుగుతుందని తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు 73 లక్షల మంది రైతులు ఖాతాలో భరోసా డబ్బులు పడబోతున్నాయని దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో మొక్కజొన్నల



కొనుగోలు విషయంలో అనేక రకాల ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు నష్టం జరగకుండా అత్యధికసంఖ్యలో కొనుగోలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపూడి బుచ్చిరామయ్య,
మండల కిసాన్ అధ్యక్షులు వల్లూరి భద్రారెడ్డి గారు కిసాన్ సెల్ కందుల శంకరయ్య గారు కందుల సత్యం గారు కట్ల కృష్ణమోహన్ కట్ల కాంతారావు కందుల సంపత్ కట్ల సత్యనారాయణ రాయల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ మనందరి లక్ష్యం

**-సమాచారం ఇచ్చినవారికి**

**ఐదువేలు నజరానా**

**-నంబూరు తిరుపతిరావు, డీఎస్పీ**

**టిమీడియా, జూన్26, కురవి:**డ్రగ్స్ రహిత తెలంగాణ తెలంగాణ మనందరి లక్ష్యం మహబూబాబాద్ డిఎస్పీ నంబూరు తిరుపతి రావు పిలుపునిచ్చారు. శుక్రవారంనాడు మహబూబాబాద్ సబ్ జైల్లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. జైలర్ మల్లెల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిఎస్పీ నంబూరు తిరుపతి రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జైల్లోని ఖైదీలచే డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ అనేవి యువతను నిర్వీర్యం చేస్తూ వారి భవిష్యత్తును అంధకారం చేస్తున్నాయన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఏరూపంలో వున్నా,, సేవించినా, ఇతరులకు అమ్మినా రవాణా చేసినా తీవ్ర నేరంగా పరిగణించ బడుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ బారిన పడ్డ యువత తీవ్ర నేరాలకు పాల్పడుతుండడంతో వారి క ౕ ం ట ం ం బ ా ల ం చి న్నాభి న్నవం వు తం న్నాయం ని వాపోయారు. డ్రగ్స్ మహమ్మారిని తుదముట్టించేందుకు పోలీస్ శాఖ తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగా గంజాయి సాగు, అమ్మకంతో పాటు ఉపయోగించే వారిపై నిరంతరం పోలీస్ డేగకన్ను ఉంటుందని హెచ్చరించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం సమాజంలో భాధ్యత కలిగిన ప్రతి పౌరుడూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఎక్కడ డ్రగ్స్ ఆనవాళ్లు కనిపించినా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఇందుకు ఐదువేల రూపాయల పారితోషకం కూడా ఉంటుందని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని



భరోసా ఇచ్చారు. నేర అవినీతి రహిత సమాజమే తెలంగాణ పోలీస్ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం గంజాయితో పాటు వివిధ నేరాలకు పాల్బడిన ఖైదీలకు ప్రత్యేకంగా సూచనలూ సలహాలతో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, జైలు సిబ్బంది మహ్మద్ ఖలీళ్, ఎమ్మెనో లక్ష్మన్, మోటపోతుల వీరన్న, పోషిని జనార్ధన్, రామాంజనేయులు, నర్సింహారావుతో పాటు ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

## లింగ్యా తండాలో పోలీసులు తనిఖీలు

చేసుకున్నారు. అదనంగా, 500 లీటర్ల నల్ల బెల్లం ఊటను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. సిఐ అంజలి మాట్లాడుతూ..గ్రామస్తులకు దొంగతనాలు, చైన్ స్నాచింగ్, రోడ్డు భద్రత, హెల్మెట్ వాడకం, ప్రమాదకరమైన డ్రైవింగ్, గంజాయి, సైబర్ నేరాలు మరియు మైనర్లకు సిగరెట్ల అమ్మకాలపై నిషేధం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గంజాయి కార్యకలాపాల గురించి నమ్మదగిన సమాచారం అందించిన వారికి రు5వేలు బహుమతి ఇవ్వబడుతుందని, సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని ప్రజలకు తెలియజేశారు. అలాగే, సిసి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఫోర్స్‌కు చెందిన మొత్తం 30 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు మేళాను

తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, భోజన వసతులు, సమాచార కేంద్రాలు, తగిన సంఖ్యలో కౌంటర్లు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మహిళా రైతులు, వృద్ధులకు సౌకర్యాలను ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలని సూచించారు.జూన్ 30న నిర్వహించే ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ఏర్పాట్లను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 29న కోట మైసమ్మ ఆలయంలో వేలంపాట



**టీ మీడియా,జూన్26,సింగరేణి(కారేపల్లి):**కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో ఏడాది కాలపరిమితికి టెంట్ సామగ్రి నిర్వహణ,కొబ్బరి చిప్పల సేకరణ హక్కుల కోసం ఈ నెల 29న బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ పట్టాభిరామారావు,ఈవో కె.వెంకటయ్య తెలిపారు.జూలై 1-2026 నుంచి జూన్ 30-2027 వరకు అమలులో ఉండే ఈ ఒప్పందానికి సంబంధించి టెంట్ సామగ్రి నిర్వహణ హక్కుల కోసం రూ.1 లక్ష,కొబ్బరి చిప్పల సేకరణ హక్కుల కోసం రూ.5,000 డిపాజిట్ చెల్లించిన వారు మాత్రమే వేలంపాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.అలాగే,జాతర సందర్భంగా 20 రోజుల పాటు కొబ్బరి చిప్పల సేకరణకు అనుమతి ఉండదని,ఆ కాలంలో ప్రత్యేక టెండర్ అమలులో ఉంటుందని వివరించారు.వేలంపాటలో ఆసక్తి గల వారు నిర్ణీత తేదీన ఆలయ ప్రాంగణంలో హాజరై పాల్గొనాలని కోరారు.

..

## ఆగస్టు 15 నాటికి

అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే అవకాశం లభించిందన్నారు. జిల్లాలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.
బుగ్గపాడులో ప్రస్తుతం ఏర్పాటు అవుతున్న పరిశ్రమతో పాటు మరో రెండు మూడు నెలల్లో మరో రెండు మూడు పరిశ్రమలు కూడా వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.అభివృద్ధి అన్ని రంగాల్లో ఖమ్మం జిల్లాను తెలంగాణలోనే నెంబర్ వన్ జిల్లాగా నిలపడం తన లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రమాణ స్వీకారం

**టీ మీడియా ,జూన్ 26 ,కూసుమంచి:**ఇటీవల నియమితులైన పాలేరు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం కూసుమంచి నందు వివిధ మండలాలకు నియమితులైన వారిచే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణస్వీకారం చేయించారు. కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బజ్జూరి వెంకటరెడ్డి, తిరుమల పాలెం కు కొప్పుల అశోక్. నేలకొండపల్లికి గోవిందరావు ఖమ్మం రూరల్ మండలం కి కోట వీరభద్రం, ఈదుల పురం కి బానోతు కిషోర్ నియమితులు కాగా వారిచే ప్రమాణ స్వీకారం చేయించి, వారికి నూతి సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంగూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజల ఆశయాలు నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోండి.

**టీ మీడియా, జూన్ 26 ,కూసుమంచి:**తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులు తమ దరఖాస్తులను సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి తెలిపారు.ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఎకరానికి రూ.12,000/- చొప్పున ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలిపారు. ఈ ఏడాది జూన్ 15వ తేదీ నాటికి పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు ,డిజిటల్ సంతకం పూర్తి అయిన రైతులు పథకానికి అర్హులని ఆమె వివరంగా తెలిపారు.అర్హత కలిగిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, బ్యాంకు ఖాతా వివరాలు దరఖాస్తు ఫారంతో తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి కి దరఖాస్తును అందజేయాలని ఆమె సూచించారు.అర్హత కలిగిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ సహాయాన్ని పొందగలరని ఏవో రామడుగు వాణి కోరారు.



## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ.

**టీ మీడియా ,జూన్ 26, కూసుమంచి:**కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని విత్తనములు ఎరువుల దుకాణము లను కూసుమంచి మండల వ్యవసాయ అధికారిని రామడుగు వాణి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.షాపుల్లోని ఎరువుల బస్తాలు, విత్తన బస్తాలు, ఇతను ప్యాకెట్లు, పురుగు మందులు, బిల్లు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్ లను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎరువుల దుకాణాల డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఎరువులను గరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పి) కంటే అధిక ధరలకు విక్రయించరాదని, డి.ఏ.పి. మరియు కాంప్లెక్స్ ఎరువులకు ఇతర ఎరువులు ఉత్పత్తులను లింక్ చేసి విక్రయించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. దుకాణాలలో ధరల పట్టిక, నిల్వ వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని, రైతులకు ప్రతి కొనుగోలుపై తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు.విక్రయాలు, నిల్వలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు విత్తనాల చట్టాల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని హెచ్చరిస్తూ, ఏ డీలర్ అయినా నిబంధనలను ఉల్లంఘిస్తే లైసెన్సును సస్పెండ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి హెచ్చరించారు.

## నేటి నుంచి సీపీఐ(ఎం) శిక్షణ తరగతులు

**టి మీడియా ,జూన్ 26 ,ఏన్కూర్**:సీపీఎం(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 27, 28, 29 తేదీలలో ఏన్కూర్ మండలం తిమ్మారావుపేట గ్రామంలోని ఎం.కె ఫంక్షన్ హాల్ లో మూడు రోజుల పాటు పార్టీ డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు పార్టీ డివిజన్ , మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, సీపీఎం ఏన్కూర్ మండల కార్యదర్శి దోంతబోయిన నాగేశ్వరావు సంయుక్త ప్రకటనలో కోరారు. పార్టీ నిర్మాణం, పార్టీ పని పద్ధతులు, పార్టీ కర్తవ్యాలు, క్రమశిక్షణ తదితర ముఖ్యమైన అంశాలపై పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు బోధిస్తారని వారు తెలిపారు.

# గంజాయి రవాణా , అమ్మడం నేరం

**సి. ఐ. గోపాల కృష్ణ**



**.టీ.మీడియా,జూన్26, చింతూరు:**గంజాయి అమ్మటం, సేవించటం, వారికి సహకరించటం నేరమని చింతూరు సీఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఏడుగురాళ్లపల్లి సంత మార్కెట్లో గిరిజన ప్రజలకు గంజాయి పై అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి అమ్మకానికి, రవాణాకి సంబంధించి సంపాదించిన ఆస్తులపై ప్రభుత్వం జప్తు నిర్వహిస్తుందని సీఐ పేర్కొన్నారు. రోడ్డు భద్రత గూర్చి వివరించారు.

పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్, ఏ.ఎస్.పి హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు ప్రతి గ్రామాన నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు .

యువతను ఉద్దేశించి ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ దుర్వ్యసనాల గూర్చి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. బహిరంగంగా మద్యం సేవించడం కూడా నేరమేనన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచి బహిరంగంగా మద్యం సేవించే వారిని కనుగొని కేసులు పెడతామని, వదిలిపెట్టేది లేదని, అలాగే అతివేగంగా వాహనాలు నడపటం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు నలుగురు కూర్చోని ప్రయాణించటం నేరం అన్నారు. వాహన యజమానులు తమ మైనర్ బాల బాలికలకు వాహనాలు నడపటానికి ఇవ్వకూడదని, అలా ఇవ్వడం నేరమని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని పేర్కొన్నారు .. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, కుయిగూరు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ తో యస్ ఐ సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి సీపీఎం ఆర్థిక సాయం

**టీ మీడియా,జూన్26,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామానికి చెందిన తగరం వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి సీపీఎం ఎర్రబోడు గ్రామశాఖ శుక్రవారం రూ.4,700 ఆర్థిక సాయాన్ని అందజేసింది.ఈ సందర్భంగా సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజ్జా రామారావు మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే కాకుండా సీపీఎం అనేక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోందన్నారు.పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు, ప్రకృతి విపత్తులు,ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సీపీఎం కార్యాలయాలు సంరక్షణ శిబిరాలుగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు.దళిత పేద కుటుంబానికి చెందిన తగరం వీరయ్య కుటుంబానికి ఎర్రబోడు గ్రామశాఖ అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పండగ కొండయ్య,ఎర్రబోడు గ్రామశాఖ కార్యదర్శి కుర్సం శీను,నాయకులు బోజడ్ల గోవిందరావు,కాటేపల్లి నవీన్,చరప వీరస్వామి,సుంకర నరేష్,కుందనపల్లి పవన్,కనికరపు వెంకటేశ్వర్లు,పండగ పుల్లారావు,గాదె నాగయ్య, మెంతిన్ని తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ముగూడెంలో యువతకు టైలరింగ్ శిక్షణ

### శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కల్తి భద్రయ్య

**టీ మీడియా,జూన్26,సింగరేణి(కారేపల్లి):**ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో సింగరేణి మండలం కొమ్ముగూడెంలో టైలరింగ్ శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.యువ శిక్షణ కేంద్రం,ఇల్లందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ కల్తి భద్రయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కల్తి భద్రయ్య మాట్లాడుతూ,యువతులు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి ఇటువంటి నైపుణ్య శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శిక్షణా కేంద్రంలో అడ్వాన్స్ కుట్టు పని,బ్లౌజ్ డిజైనింగ్,ఎంబ్రాయిడరీ,డ్రెస్ మేకింగ్ వంటి అంశాలపై శిక్షకులు శిక్షణ అందిస్తున్నారు.ఈ సందర్భంగా శిక్షణార్థులకు సర్పంచ్ శిక్షణా మెటీరియల్‌ను పంపిణీ చేశారు.కార్యక్రమంలో కారేపల్లి సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్,గ్రామపంచాయతీ కార్యదర్శి లోకేశ్వరి,వైటీసీ మేనేజర్ సన్నీ,శిక్షకులు విజయకుమారి,చైతన్య కుమార్,మల్లయ్య,వార్డు సభ్యుడు పెనక నాగేష్,కరపాటి భవాని తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే ఓదార్పు

**టీ మీడియా,జూన్26,సింగరేణి(కారేపల్లి):**వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ శుక్రవారం కారేపల్లి మండలంలో పర్యటించి పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు.కారేపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు,సామాజికవేత్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా,ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం విశ్వనాథపల్లికి చెందిన ప్రముఖ సుతారి మేస్త్రీ చిత్తలూరి వీరయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే కారేపల్లికి చెందిన తలకలపల్లి శ్రీనివాస్ ఇటీవల గాయపడగా ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు.భాగ్యనగర్ తండా డీబీ సెంటర్‌కు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగి జర్పుల చంద్రు భార్య అంకి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను,కుమారులు వీరన్న,నాగేష్‌లను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,బీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న,వార్డు సభ్యులు భూక్య కిషన్,గుగులోత్ నాగేశ్వరావు,జర్పుల సందీప్,అజ్మీర మమత,కాంతారావు,రాజేష్, నాయకులు వాంకుడోత్ నరేష్,భూక్య రాంకిషోర్,గడ్డం వెంకటేశ్వర్లు,జర్పుల ప్రసాద్,లావుడ్యా లచ్చు,అజ్మీర శంకర్,మత్రు,బానోతు వెంకటయ్య, పాల్గొన్నారు.



## దమ్మపేటలో వన మహోత్సవానికి శ్రీకారం.

**టీ మీడియా, జూన్ 26,దమ్మపేట;** దమ్మపేటలో సెంట్రల్ డివైడర్ పై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వన మహోత్సవ కార్యక్రమాని ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలా మంచి కార్యక్రమం ప్రారంభించడానికి నన్ను ఆహ్వానించినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం దమ్మపేట గ్రామపంచాయతీ ఆఫీస్ లో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులను పూర్తిగా గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా సద్వినియోగం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.